రికార్డు వర్షం

కుమ్మేసిన క్యుములోనింబస్ మేఘాలు.. నీట మునిగిన రాజధాని

ఆసిఫ్‌నగర్‌లో అత్యధికంగా 15.1 సెం.మీ. వర్షపాతం

2013 తరవాత ఈ స్థాయిలో భారీ వర్షం శుక్రవారమే

ఈ సీజన్‌లోనూ ఇదే అత్యధికం.. రహదారులపై పోటెత్తిన వరదనీరు

ఎక్కడికక్కడ స్తంభించిన ట్రాఫిక్.. గంటలకొద్దీ నిలిచిపోయిన వాహనాలు

సాక్షి, హైదరాబాద్

రాష్ట్ర రాజధాని గ్రేటర్ హైదరాబాద్ నగరంలో శుక్రవారం మళ్లీ కుండపోతగా వర్షం కురిసింది. ఆకాశానికి చిల్లులు పడ్డట్లు కురిసిన హోరువానతో నగరం అతలాకుతలమైంది. ఉపరితల ద్రోణి, ఆవర్తనం ప్రభావంతో క్యుములోనింబస్ మేఘాలు కుమ్మేయడంతో నగరం నిండా మునిగింది. మూడు గంటల వ్యవధిలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. సాయంత్రం 5-8 గంటల మధ్యన అత్యధికంగా ఆసిఫ్‌నగర్‌లో 15.1 సెంటీమీటర్ల మేర భారీ వర్షపాతం నమోదైంది. ఖైరతాబాద్, బంజారాహిల్స్ ప్రాంతాల్లోనూ 12 సెం.మీ.కి పైగా వర్షం కురిసింది. గతంలో 2013 అక్టోబర్‌లో బేగంపేట్‌లో రెండుగంటల వ్యవధిలో 9.8 సెంటీ మీటర్ల వర్షపాతం కురిసింది. ఆ తరవాత ఇప్పుడే రికార్డుస్థాయిలో జడివాన కురిసినట్లు బేగంపేట్‌లోని వాతావరణ శాఖ తెలిపింది. నగరంలో పలు ప్రాంతాల్లో 5 నుంచి 10 సెంటీ మీటర్ల జడివాన కురియడంతో ప్రధాన రహదారులపై మోకాళ్ల లోతున వరదనీరు పోటెత్తింది. సుమారు వంద సిగ్నల్స్ వద్ద ట్రాఫిక్ ఎక్కడికక్కడే స్తంభించింది. వాహనదారులు, ప్రయాణికులు గంటల కొద్దీ ట్రాఫిక్‌లో చిక్కుకొని విలవిల్లాడారు. వరదనీటిలో వాహనాలు నిలిచిపోయి నానా అవస్థలు పడ్డారు. రాత్రి ఆలస్యంగా ఇళ్లకు చేరుకున్నారు. వర్షబీభత్సానికి పలుచోట్ల మిగతా 2వ పేజీలో ▶

నేడు వాయుగుండం

సాక్షి, హైదరాబాద్

ఉత్తర అండమాన్ తీరం, దాని పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 5.30 గంటల సమయంలో అల్పపీడనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది ఉదయం 8.30 ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని, దీని ప్రభావంతో శనివారం మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు స్పష్టం చేసింది. ఆ తర్వాత పశ్చిమ ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రాంతాల్లో 1.5 కి.మీ. ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, రాయలసీమ ప్రాంతాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం నుండి దక్షిణ తమిళనాడు 0.9 కి.మీ. ఎత్తు వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోందని వివరించింది. దీని